Coverage of health camp organised at RDF-Bahadurpally ARISE School in Hyderabad



# రెండో రోజూ కొనసాగిన ఉచిత వైద్య శిబిరం

**నవతెలంగాణ-హైదరాబాద్**

బహుదూర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, అమీర్ పేట వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం రెండో రోజూ కొనసాగింది. ఈ శిబిరాన్ని బహుదూర్ పల్లిని దత్తత తీసుకున్న టెక్ మహింద్ర ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ ఉచిత హెల్త్ క్యాంపులో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ కు చెందిన వైద్యులు మొత్తం 204 మందికి పైగా విద్యార్థులు, 22 మంది ఉపాధ్యాయులు, సిబ్బంది కి పలు పరీక్షలు నిర్వహించడమే కాకుండా తగిన వైద్య సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ వైద్యులు మాట్లాడుతూ ఎక్కువ శాతం మంది పిల్లల్లో రక్తహీనత ఉండటంతోపాటు ‍పలువురులో దృష్టి లోపాలను కూడా గమనించామన్నారు. రక్తహీనత కు ప్రధానంగా పౌష్టికాహార లోపంతో పాటు ఇతరత్రా కారణాలు కూడా ఉంటాయినీ, అందుకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి రక్తహీనతకు దారి తీసే అసలు కారణాలను గుర్తించి విద్యార్థులకు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆస్టర్ ప్రైమ్ వైద్యులు డాక్టర్ మౌనిక, డాక్టర్ అర్చన, నర్సింగ్ సిబ్బంది ఏస్థర్, సింథోయోరిస్, శ్రీ విజయ్ చందర్, క్యాంప్ కో-ఆర్డినేటర్, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Sun, 20 February 2022
https://epaper.navatel

**Nava Telangana (Published on 20-02-2022)**

నమస్తే తెలంగాణ

# దాతల సాయం అభినందనీయం

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- జీడిమెట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభం

కుత్బుల్లాపూర్/దుండిగల్, ఫిబ్రవరి 19: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు చేయూతనివ్వడం అభినందనీయమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. శనివారం జీడిమెట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దాతలు అందించిన రూ.60 లక్షల సాయంతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్‌కే బజాజ్, హైదరాబాద్ కింగ్స్ రౌండ్‌టేబుల్ 249 సహకారంతో లలితాసత్యనారాయణ ధనుకా చారిటబుల్ ట్రస్ట్, వినాయక స్టీల్స్ లిమిటెడ్, భగవత్ శాంతి జ్యూవెల్లర్స్, ఎల్ఎల్‌పీ, ఆదీశ్వర్ డయాగ్నోస్టిక్స్, పీవీటీ, ఎల్‌టీడీ సంస్థలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి గదులను నిర్మించడం అభినందనీయమన్నారు. 'మన ఊరు-మనబడి' కింద పాఠశాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో కింగ్స్ రౌండ్‌టేబుల్ చైర్మన్ మూర్తి అహుజాతో పాటు ఆయా సంస్థలకు చెందిన చైర్మన్లు మయూర్ అహుజా, అవినాష్ పులకంటి, రోహిత్ పోగుల, చేతన్ దేవ్‌సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



విద్యార్థులకు వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

### బహదూర్‌పల్లిలో పాఠశాలలో వైద్య సేవలు..

బహదూర్‌పల్లి ఉన్నత పాఠశాలలో రెండోరోజూ వైద్య సేవలు కొనసాగాయి. మొత్తం 204 మంది విద్యార్థులకు అమీర్‌పేటలోని అస్టర్‌ప్రైమ్ దవాఖాన వైద్యులు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఎక్కువ మంది రక్తహీనత, దృష్టి లోపంతో బాధపడుతున్నారని వివరించారు. టెక్ మహీంద్ర ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో అస్టర్‌ప్రైమ్ వైద్యశాలకు చెందిన వైద్యులు మౌనిక, అర్చన, క్యాంపు కో ఆర్డినేటర్ విజయ చందర్, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

Date : 20/02/2022 EditionName : Hyderabad PageNo : Page 07

Namaste Telangana (Published on 20-02-2022)



# ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - సనత్ నగర్ : అమీర్ పేట ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ అధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బహుదూర్ పల్లిలో శుక్రవారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బహుదూర్ పల్లిని దత్తత తీసుకొన్న టెక్ మహింద్ర ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ ఉచిత హెల్త్ క్యాంపులో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు 140 మందికి పైగా విద్యార్థులకు పలు పరీక్షలు నిర్వహించడమే కాకుండా వారిని పరీక్షించి తగిన వైద్య సలహాలు, సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్టర్ ప్రైమ్ వైద్యులు డా మౌనిక, డా. అర్చన లతో పాటూ నర్సింగ్ సిబ్బంది, విజయ్ చందర్, క్యాంప్ కో ఆర్డినేటర్, ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. రెండు రోజుల పాటూ నిర్వహించనున్న ఈ ఆరోగ్య శిబిరాన్ని శనివారం కూడా నిర్వహించి మిగిలిన విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు నిర్వహిస్తారు.


**ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్**

5వ లైన్, ద్వారకానగర్, విశాఖపట్నం-530 016

**ముఖ్య ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా కూకట్‌పల్లి బ్రాంచి నుండి బంగారు ఆభరణములు హామీపై ఋణము తీసుకుని బ్యాంకు నిబంధనల ప్రకారం చెల్లించనందున తేది 06-03-2022న ఆదివారం మధ్యాహ్నం 3-00 గంటలకు కూకట్‌పల్లి బ్రాంచి ఆవరణలో వేలం వేయుటకు నిర్ణయించడ మైనది. ఈ వేలం రద్దు చేయుటకు మరియు తేది, సమయం, స్థలం మార్చుటకు బ్యాంకు వారికి పూర్తి హక్కు, అధికారములు కలవు. బ్యాంకు నిబంధనల ప్రకారం ధరావత్తు సొమ్ము చెల్లించవలెను.

| వ.నెం. | అప్పు నెం. | ఋణగ్రస్తుని పేరు |
|---|---|---|
| 1. | 14924 | సిహెచ్. పూర్ణిమ |
| 2. | 15033 | కోట [illegible] |

**కూకట్‌పల్లి బ్రాంచి**

**ఫోన్ : 040-23154455**

వేలం వేయు తేది : 06-03-2022

సమయం : మధ్యాహ్నం3-00 గంటలకు

స్థలం : కూకట్‌పల్లి బ్రాంచి ఆవరణలో

తేది : 18-2-2022, కూకట్‌పల్లి శాఖా నిర్వహణాధికారి